ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.03.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సమాచార, సాంకేతిక పరిజ్ఞాన నిబంధనల కింద 1,410 గేమింగ్ సైట్లను ప్రభుత్వం బ్లాక్ చేసిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు.

2. అంతర్జాతీయ నేరంగా మారిన ఆన్లైన్ బెట్టింగ్ ను అరికట్టడానికి, నిషేధించడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తా మని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

3. ఆహార కల్తీ ఫిర్యాదుల పైన ప్రభుత్వం కఠినమైన , సత్వర చర్యNG తీసుకుంటుందని కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.

4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆడుతుంది.

**LS-VAISHANV:**

సమాచార, సాంకేతిక పరిజ్ఞాన నిబంధనల కింద 1,410 గేమింగ్ సైట్లను ప్రభుత్వం బ్లాక్ చేసిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం ఫిర్యాదు మేరకు ఈ గేమింగ్ సైట్లను బ్లాక్ చేసినట్లు లోక్ సభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు. గాంబ్లింగ్ , బెట్టింగ్ లు రాష్ట్రాల

జాబితాలో ఉన్నందువల్ల వాటి నియంత్రణకు సంబంధించి చట్టాలను రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని మంత్రి తెలియజేశారు.

**S/B … VAISHNAV**

NSD

**CM-SIT:**

అంతర్జాతీయ నేరంగా మారిన ఆన్లైన్ బెట్టింగ్ ను అరికట్టడానికి, నిషేధించడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తా మని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనసభలో ఈరోజు ఈ విషయం తెలియజేస్తూ ముఖ్యమంత్రి… ఆన్లైన్ బెట్టింగ్, రమ్మీ, గుట్కా వినియోగంపై కఠిన చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశా రు. ఇటువంటి నేరాల శిక్షలను కూడా పెంచవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ నేరాలతో సంబంధం ఉన్నవారు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

**S/B … REVANTH**

DESK

**LS-JOSHI:**

ఆహార కల్తీ ఫిర్యాదుల పైన ప్రభుత్వం కఠినమైన, సత్వర చర్య తీసుకుంటుందని కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. లోక్ సభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ… ఆహారం కల్తీ గురించి ఫిర్యాదులు అందిన వెంటనే ప్రభుత్వం దర్యాప్తు జరుపుతుందని, మనుషులు తినవలసిన ఆహారం కాదని గుర్తించిన యెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. వివిధ ఆహార పదార్థాలను పరీక్షించేందుకు భారత ఆహార ప్రమాణాల ప్రాధికార సంస్థ FSSAI కు 242 లాబరేటరీలు, 4 రిఫరల్ లేబరేటరీలు ఉన్నాయని , దేశవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీలు కూడా ఉన్నాయని వివరించారు.

**సౌండ్ బైట్ … జోషి**

NSD

**BREAK**

ఆకాశవాణి  వార్తలు వింటున్నారు. మరిన్ని   updates  కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్"  handle @ air news_hyd ను ఫాలో అవండి.  AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**REV LS-TRIBHUVAN**

లోక్ సభ ఈరోజు త్రిభువన్ సహకారి విశ్వ విద్యాలయ బిల్ 2025 ను చర్చకు చేపట్టింది. కాంగ్రెస్ కు చెందిన గెనిబెన్ నాగజీ ఠాకూర్ చర్చను ప్రారంభిస్తూ... గుజరాత్ లో మొట్టమొదటి సహకార విశ్వ విద్యాలయం స్థాపించడం గర్వకారణమని అన్నారు. బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ కేంద్ర సహకార మంత్రి అమిత్ షా... దీని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, స్వయం ఉపాధిని కల్పించడంలో చిన్న వ్యాపారాల అభివృద్ధిలో సహాయపడుతుందని అన్నారు. ఈ బిల్లు ద్వారా సహకార రంగంలో ఆవిష్కరణ, పరిశోధన, అబివృద్ధికి ఊతం లభిస్తుందని అన్నారు.

**సౌండ్ బైట్ ... అమిత్ షా**

NSD

**COAL-AUCTION**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ రేపు న్యూఢిల్లీలో 12వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభిస్తుంది. వేలం వేయనున్న గనుల్లో 13 బొగ్గు గనులు పూర్తిగా అన్వేశించినవి ఉండగా, మరో 12 పాక్షికంగా గుర్తించినవి ఉన్నాయి. ఈ బొగ్గు గనుల ద్వారా ఇంధన, పారిశ్రామికాభివృద్ధిలో అలాగే తక్షణ అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. బొగ్గు గనుల వేలం ద్వారా దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి దారులను ఆకర్షించడం కూడా దీని ప్రధాన ఉద్దేశ్యం.

NSD

**BJP - SAUGAT-E-MODI**

ఈదుల్ ఫితర్ పండుగ ముందు దేశవ్యాప్తంగా ఉన్న 32 లక్షల మంది పేద ముస్లింలకు ప్రత్యేక కిట్లను పంపిణీ చేసేందుకు బిజెపి మైనారిటీ మోర్చా సౌగత్-ఎ-మోదీ అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. పేద ముస్లిం కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ

పండుగను జరుపుకుసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం , ఈద్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, వైశాఖి, నౌరుజ్, ఉగాది, గుడి పడవ వంటి భారత నూతన సంవత్సరాది పండుగల సందర్భాలలో, మైనారిటీ ఫ్రంట్ సౌగత్-ఎ-మోదీ ప్రచార కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సహాయం అందిస్తారని అన్నారు.

NSD

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈనెల 30వ తేదిన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 120వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం సెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

NSD

## DAY IPL CRICKET

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు , గుజరాత్ టైటాన్స్ ను 11 పరుగుల తేడాతో ఓడించింది.

NSD

**IMD DAY WEATHER**

జమ్మూ కాశ్మీర్, లదాఖ్ లలో రానున్న రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని, శుక్ర, శని వారాల్లో అరుణాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం వరకు గిల్గిత్, బలుచిస్తాన్, ముజఫరాబాద్, ఉత్తరాఖండ్ లలో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ లలో రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని, రానున్న మూడు రోజుల్లో తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ లోని యానాంలో అక్కడక్కడా తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని ఆ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్ల దేశ వాయువ్య ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతాయని, ఆ తర్వాత 3 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గాతాయని వాతావరణ కేంద్ర తెలిపింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**LS- VAISHNAV:** Electronics and IT Minister Ashwini Vaishnaw has said that the Government has blocked one thousand 410 gaming sites under the IT intermediary rules after the reports of the Indian Cyber Crime Coordination Centre (I4C). Replying to supplementaries in the Lok Sabha today, Vaishnaw said betting and gambling are part of the State list and the State governments have the power to make a legislative framework for it.

**CM-SIT:** Chief Minister Revanth Reddy announced that a Special Investigation Team (SIT) would be formed to prevent and prohibit online betting, which has become an international crime. Speaking in the Assembly today, the Chief Minister asserted that strict action would be taken against online betting, rummy, and gutka consumption. He also emphasized the need to amend the punishments for such offenses. Revanth Reddy warned that anyone involved in online betting crimes would face severe consequences.

**LS-JOSHI:** Food and Public Distribution Minister Pralhad Joshi has said that the government takes strict and prompt action against complaints of food adulteration. Replying to supplementaries in the Lok Sabha today, Joshi said the government conducts inquiries as soon as it receives complaints of food adulteration and also carries out criminal proceedings if food items are not fit for human consumption. He said that for the testing of various food commodities, FSSAI has 242 laboratories, four referral laboratories across the country and also Mobile Food Testing Laboratories. He said that the Government uses social media extensively to make people aware of food adulteration.

**SANJIO EP-I 26-03-2025**
**COAL-AUCTION**

Ministry of Coal will launch the 12th tranche of commercial coal mine auctions in New Delhi tomorrow. Among the offered mines, 13 coal mines are fully explored, while 12 are partially explored, providing opportunities for both immediate and future development. The 12th tranche of commercial coal mine auctions aims to attract significant interest from domestic and international investors, reinforcing India's commitment to self-reliance in energy and industrial growth.

**<><><>PRIYA/1716 HRS**

**SANJIO::HC EPP 26.03.2025**
**REV LS-TRIBHUVAN**

The Lok Sabha has taken up the Tribhuvan Sahkari University Bill 2025. The Bill seeks to establish the Institute of Rural Management Anand, as a University to be known as the Tribhuvan Sahkari University and to declare it as an institution of national importance. The institution will impart technical and management education and training in the co-operative sector, will promote cooperative research and development and to attain standards of global excellence in order to realise the vision of Sahakar Se Samriddhi. It will also strengthen the co-operative movement in the country through a network of institutions and to declare the Institute as one of the Schools of the University.

Replying to the debate on the Bill, Union Cooperative Minister Amit Shah said that this legislation will empower the rural economy and help in creating self-employment and development of small entrepreneurs. He said, through this bill, innovation and Research and development will get a push in the cooperative sector. Besides, the country will have a cooperative

leadership equipped with modern education. The Minister said, the Tribhuvan Sahkari University has been named after Tribhuvan Bhai Patel who laid the foundation of Amul Company in Gujarat.

Earlier, initiating the discussion, Geniben Nagaji Thakor of Congress initiated the discussion. She said, it is a matter of pride that the first cooperative university will be established in Gujarat. Mitesh Patel of BJP said, cooperation is an important way for empowerment of small farmers. He said, the success story of Anand Milk Union Limited AMUL is the example of visionary leadership of Tribhuvan Das Patel. The MP from Anand said, Tribhuvan Sahkari University will strengthen the cooperative movement in the country.

Virendra Singh of Samajwadi Party questioned the criteria for appointment of Vice Chancellor and governing body of the University. The discussion is underway.

**<><><> DIPENDRA/ANAND/ MAIL/ 1747 HRS**

**SB::ABHISHEK DP-I 26.03.2025**

**BJP - SAUGAT-E-MODI**

The BJP Minority Morcha has launched the Saugat-e-Modi campaign, aiming to distribute special kits to 32 lakh underprivileged Muslims across the country ahead of Eid. The initiative seeks to ensure that poor Muslim families can celebrate the festival without any hardship. Talking to Akashvani News, national president of the BJP Minority Morcha, Jamal Siddiqui, outlined the campaign's broader vision, stating that during the holy month of Ramadan and upcoming occasions like Eid, Good Friday, Easter, Vaisakhi, Nauruz and Indian New Year, the Minority Front will reach out to those in need through the Saugat-e-Modi campaign. He said that, as part of the campaign, 32 thousand Minority Morcha workers will collaborate with 32 thousand mosques nationwide to reach the needy.

**(BYTE : Jamal Siddiqui)**

Yesterday, BJP National General Secretary and incharge of Minority Morcha Dushyant Kumar Gautam distributed kits under the Saugat-e-Modi campaign in the presence of Mr Siddiqui at Hazrat Nizamuddin area in the national capital.

**<>DIWAKER/ANUPAM/1007 HRS**

**SB DP-I 26.03.2025**

**IMD DAY WEATHER**

The India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall over Jammu and Kashmir and Ladakh during the next

two days. IMD also predicted heavy rainfall over Arunachal Pradesh on Friday and Saturday. More from our correspondent:

**V/C- H/E-AKSHIT**

***IMD has predicted light to moderate rainfall with thunderstorms and lightning over Gilgit, Baltistan, Muzaffarabad and Uttarakhand till Friday. The same rainfall has been estimated for Himachal Pradesh and Punjab till tomorrow. The Weather agency predicted hot and humid weather conditions to prevail in isolated areas of Tamil Nadu, Puducherry, Coastal Andhra Pradesh and Yanam during the next three days. According to IMD, a gradual rise in maximum temperatures by two to three degrees Celsius over the plains of Northwest India during the next two days and fall by three to five degrees celsius thereafter. Akshit Vedyan Akashvani News Delhi.***

**AKSHIT/1316 HRS**

**SB DP-II 26.03.2025**

**DAY IPL CRICKET**

In the IPL T20 Cricket today, Rajasthan Royals will lock horns with Kolkata Knight Riders at the Barsapara Cricket Stadium in Guwahati. The match will begin at 7:30 PM.

Yesterday, the Punjab Kings defeated the Gujarat Titans by 11 runs at the Narendra Modi Stadium in Ahmedabad. Chasing a target of 244 set by Punjab Kings, Gujarat Titans made 232 for 5 in the stipulated twenty overs. Sai Sudharsan was the top scorer for Gujarat Titans with 74, while Jos Buttler made 54 runs, and Sherfane Rutherford scored 46 runs. For Punjab Kings, Arshdeep Singh scalped two wickets, while Marco Jansen and Glenn Maxwell each took a wicket. Earlier, put in to bat, Punjab Kings posted 243 runs for the loss of five wickets in the stipulated 20 overs.

**PAYAL/NET/1017 HRS**